క్లుప్తంగా

అన్నదానానికి రూ.లక్ష విరాళం

ఖమ్మంఅర్బన్: నగరంలోని కైకొండాయిగూడెం క్రాస్ రోడ్డు వద్ద ఉన్న శ్రీ విశాలాక్షి సమేత శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో మహాశివ రాత్రి ఉత్సవాల్లో భక్తులకు అన్నదానం ఏర్పా టుకు నగరంలోని గోపాలపురానికి చెందిన దేవభక్తుని కిషోర్ విజయ దంపతులు గురు వారం రూ.1 లక్ష విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నాగండ్లకోటి, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భద్రాద్రిలో నిత్యాన్నదానానికి ..

భద్రాచలం: భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానంలో జరిగే శాశ్వత నిత్యాన్న దాన కార్యక్రమానికి రఘునాథపాలెంకు చెందిన భక్తులు గురువారం విరాళం అందజే శారు. రఘునాథపాలెంకు చెందిన కేలినేని వెంకటేశ్వర్లు–సుజాత దంపతులు రూ.1,00,116ను ఈఓ రమాదేవికి అందజేయ గా, ఆమె స్వామి దర్శనం చేయించారు.

మార్కెట్‌లో కార్యదర్శి తనిఖీలు

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో పంటల కొనుగోళ్ల సందర్భంగా రైతుల నుంచి అడ్తీదారులు ఎక్కువ కమీషన్ వసూలు చేస్తున్నారనే ఆరోపణలతో మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి పి.ప్రవీణ్‌కుమార్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. రైతుల నుంచి అడ్తీ దారులు రూ.2 వసూలు చేసుకోవాలనేది నిబంధన కాగా, పంట పెట్టుబడిగా ఇచ్చిన నగ దుపై వడ్డీతో పాటు కమీషన్ అదనంగా వసూ లు చేస్తున్నట్లు ఫిర్యాదులు అందాయి. దీంతో మార్కెట్ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ బుధవారం రాత్రి, గురువారం మార్కెట్‌తో పాటు అడ్తీ దారుల దుకాణాల్లో తనిఖీచేశారు.

ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు

ఖమ్మంవ్యవసాయం: వేసవిలో విద్యుత్ అంత రాయాలను అధిగమించేందుకు, నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయడానికి నగరంలోని టౌన్–2 పరిధిలోని గాయత్రి నగర్, రమణగు ట్టల్లో రూ. 10 లక్షల వ్యయంతో 100 కేవీ సామర్థ్యం కలిగిన రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మ ర్లను ఏర్పాటు చేశారు. ఆ ట్రాన్స్‌ఫార్మర్లను గురువారం ఖమ్మం సర్కిల్ ఎన్పీడీసీఎల్ అధికారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం డివిజన్ ఆపరేషన్స్ డివిజనల్ ఇం జనీర్ నంబూరి రామారావు, ఖమ్మం టౌన్ –1 ఏడీఈ ఆపరేషన్స్ సీహెచ్ నాగార్జున, టౌన్–2 ఏఈ ఆపరేషన్స్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఆల్ కార్ డ్రైవర్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

ఖమ్మంవన్‌టౌన్: ఆల్ కార్ డ్రైవర్స్ అసోసియే షన్ జిల్లా కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షుడిగా తుంబూరు దయాకర్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా పీ.పాపారావు, ఉపాధ్యక్షుడి గా డీ.శ్రీనివాస్, కార్యదర్శిగా జీవనసాగర్, కోశాధికారిగా సాయికృష్ణలను ఎన్నుకున్నారు.

మహిళల ఆరోగ్యానికే 'ఆరోగ్య మహిళ'

తిరుమలాయపాలెం: మహిళలకు ఆరోగ్య సమ స్యలను పరిష్కరించేందుకు ఆరోగ్య మహిళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ వసుంధర అన్నారు. మండలంలోని సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్, సూక్ష్మలోపాలు, బీపీ, షుగర తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు.

రసాభాసగా సమావేశం

నేలకొండపల్లి: పట్టణ కాంగ్రెస్ సమావేశం రసాభాసగా సాగింది. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం పట్టణ పార్టీ నాయకులు నామినేటెడ్ పోస్టుల భర్తీకి ప్రత్యే కంగా సమావేశం ఏర్పాటు చేశారు. నేలకొండ పల్లిలోని శ్రీ భీమేశ్వరస్వామి, శ్రీ ఉత్తరేశ్వరస్వా మి, శ్రీ వేణుగోపాలస్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి పాలకమండలి చైర్మన్, సభ్యులను ఎం పిక చేసి మంత్రికి పంపించేందుకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మేరకు చైర్మన్, డైరెక్టర్లకు పేర్లు ఎవరికి వారే సూచించారు. తమకంటే తమకని పోటీలు పడ్డారు. ఈ సమావేశంలో పట్టణ నాయకులు వి.నాగేశ్వరరావు, వెంకన్న, మైశా శంకర్, గూడవల్లి రాంబ్రహ్మం, బొం దయ్య, రెడ్డిమళ్ల బాబురెడ్డి, జెర్రిపోతుల సత్య నారాయణ, యడవల్లి హుస్సేన్‌గౌడ్, జెర్రిపో తుల అంజిని, కడియాల నరేష్, రాంబాబు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

భవనం పైనుంచి పడి హమాలీ మృతి

ఖమ్మంక్రైం: భవనంపై నిద్రించిన హమాలీ మృ తి చెందిన ఘటన ఇది. నేలకొండపల్లి మండ లం ముఠాపురానికి చెందిన గుగులోతు వీరు (40) వ్యవసాయ మార్కెట్‌లో హమాలీగా పనిచేస్తుండగా, భార్యాపిల్లలతోకలిసి వైరా మండలం గొల్లపూడిలో ఉంటున్నాడు. బుధ వారం అర్ధరాత్రి వరకు లోడింగ్ చేసిన ఆయన గురువారం తెల్లవారే పని ఉండడంతో సహచర హమాలీ జగదీశ్ ఉండే ఖమ్మం గాంధీనగర్‌కు వెళ్లాడు. అక్కడే భవనంపై నిద్రించగా, తెల్లవారుజామున పెద్ద శబ్దం రావడంతో వారు చూడగా వీరు కింద పడి ఉన్నాడు. అక్కడి నుం చి ఆస్పత్రికి తరలించాక చికిత్స పొందుతూ మృతి చెందాడు. మూత్ర విసర్జనకు లేచిన ఆయన నిద్రమత్తులో కింద పడి ఉండొచ్చని భావిస్తుండగా, కేసు నమోదు చేసినట్లు ఖమ్మం త్రీ టౌన్ సీఐ రమేశ్ తెలిపారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



ఖమ్మం మామిళ్లగూడెం: సఖీ జాతీయ మండలి ఆధ్వర్యంలో సేవా రత్న మహిళా పురస్కారాలు అందుకున్న మహిళలు

మహిళా దినోత్సవ వేడుకలు..

రేపటికి ముందడుగు

మహిళలు అన్ని రంగాలో రాణించాలని పలువురు వక్తలు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం ముందస్తు సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్‌చేసి, మహిళలను ఘనంగా సన్మానించారు. మహిళలకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. – సాక్షి నెట్‌వర్క్



ఖమ్మం వన్‌టౌన్: జెడ్పీ కార్యాలయంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్



ఖమ్మం సహకారనగర్: ఎస్‌ఆర్ అండ్ బీజీఎన్‌ఆర్‌లో అధ్యాపకురాలికి సన్మానం..



ఖమ్మం లీగల్: సమావేశంలో మాట్లాడుతున్న రెండో అదనపు జిల్లా న్యాయాధికారి అపర్ణ



ఖమ్మం సహకారనగర్: టీజీవో కార్యాలయంలో కేక్ కటింగ్



నేలకొండపల్లి: కోనాయిగూడెంలో...



రఘునాథపాలెం: చింతగుర్తిలో..



ఖమ్మంగాంధీచౌక్: బ్రహ్మకుమారీ కేంద్రంలో..



కామేపల్లి: బహుమతులు అందజేస్తున్న డీసీసీబీ డైరెక్టర్ మల్లిబాబుయాదవ్

షెడ్యూల్ ప్రకారం నీటిని విడుదల చేయాలి



సమీక్ష నిర్వహిస్తున్న కమిషనర్ ఆదర్శ్ సురభి

ఖమ్మంయూరిసెంటర్: రాబోయే రోజుల్లో నగరం లో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు కలగకుండా చూసేందుకు అధికారులు సమాయత్తమయ్యారు. దీనిలో భాగంగా గురువారం కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి ఫిల్టర్ బెడ్ వద్ద ఇంజనీరింగ్ అధికారులతో ప్రత్యేక సమావేశమయ్యారు. తొలుత కమిషనర్ అధికారులతో కలిసి ఫిల్టర్ బెడ్ వద్ద మున్నేరు చప్టాను పరిశీలించారు. అనంతరం అధికారుల సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ ఆదేశాలు లేకుండా నీటి సరఫరా ఇష్టానుసారంగా చేయొద్దని అధికారులను, పంపు ఆపరేటర్లను ఆదే శించారు. షెడ్యూల్ ప్రకారం నీటిని డివిజన్లకు విడు దల చేయాలని, నగరంలోని అన్ని చేతిపంపులు, బోర్ మోటార్లు, బావులను సిద్ధం చేసి ఉంచాల న్నారు. ప్రతీ డివిజన్‌కు షెడ్యూల్ ప్రకారం నీరు అం దాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్‌ఈ రం జిత్, ఈఈ కృష్ణాలాల్, డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు విడుదల చేయాలి

ఖమ్మంమయూరిసెంటర్: నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం)కు కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రా నికి రూ.1,000 కోట్లు బకాయిలు రావాల్సి ఉందని, వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఎన్‌హెచ్‌ఎం కింద పని చేస్తున్న రెండో ఏఎన్‌ఎంలు, ఆర్‌బీఎస్‌కే, తదితర సిబ్బందికి మూడు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నా యని, బకాయిలు విడుదల చేసి, వారికి వేతనాలు అందజేయాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యం లో గురువారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు గాదె లక్ష్మీనారాయ ణ, రెండో ఏఎన్‌ఎం యూనియన్ రాష్ట్ర అధ్యక్షు రాలు బడేటి వనజ, ఆర్‌బీఎస్‌కే ఖమ్మం యూనిట్ అధ్యక్షురాలు డాక్టర్ దొడ్డా మాధవి, నాయకులు స్వాతి, అంజలి, డాక్టర్స్ రామకృష్ణ, రాణి, రవీంద్ర నాథ్, రవి, మని కుమార్, ఏఎన్‌ఎంలు విజయకు మారి, మంగమ్మ, వి.కమల, బి.అరుణ తదితరులు పాల్గొన్నారు.

సేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నేలకొండపల్లి: కొత్తగా ఏర్పాటైన ప్రజాపాలన స్పెషల్ హెల్ప్ డెస్క్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి ఎంపీడీఓ ఎం.య ర్రయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌ను ఎంపీడీఓ సందర్శిం చి అక్కడికి వచ్చిన ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పం చాయతీ అధికారి సి.హెచ్.శివ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకులకు పరామర్శ..

ఖమ్మంరూరల్: రామన్నపేటలోని జిల్లా జైలులో ఉన్న బీఆర్‌ఎస్ నాయకులను ఎంపీ నామా నాగేశ్వ రరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ గురువారం ములాఖత్‌లో కలిసి పరామర్శించారు. బీఆర్‌ఎస్ యువజన విభాగం ఖమ్మం పట్టణ అధ్య క్షుడు దేవభక్తుని కిషోర్‌బాబు, మాజీ సర్పంచ్ ప్రదీప్, యువజన నాయకులు వీరేందర్, సందీప్, రామ్, విజేతను కలుసుకున్నారు.

న్యాయవాది మృతికి సంతాపం

ఖమ్మం లీగల్: నగరానికి చెందిన సీనియర్ న్యాయ వాది లక్కినేని రామ భద్రయ్య మృతికి బార్ అసోసి యేషన్ సంతాపం తెలిపింది. ఈ మేరకు గురువారం విధులు బహిస్కరించి సంతాపం ప్రకటించారు. అధ్యక్షుడు దిరిశాల కృష్ణారావు, బార్ కౌన్సిల్ సభ్యుడు కొల్లి సత్యనారాయణ, బార్ అసోసియే షన్ కార్యదర్శి మన్నెపల్లి బసవయ్య, ఉపాధ్యక్షుడు మాదిరాజు లక్ష్మీనారాయణ, ఎం.జీ.ప్రవీణ్ కుమా ర్, అమర్‌నాథ్ తదితరులు ఉన్నారు.

చదువులో ముందుకు సాగాలి

ఖమ్మంమయూరిసెంటర్: విద్యార్థులు మానసిక ధైర్యంతో చదువులో ముందుకెళ్లాలని, విద్యార్థి దశ లోనే మంచి భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని వైద్యులు జడల రణధీర్ అన్నారు. గురువారం స్థానిక సుందరయ్య భవనంలో ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్‌లో విజేతలకు సంఘం ఆధ్వర్యంలో అభినం దన సభ ఏర్పాటు చేశారు. రిటైర్డ్ హెచ్‌ఎం ఝాన్సీకుమారి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యద ర్శులు సుధాకర్, టి.ప్రవీణ్, నాయకులు సంగీత, ప్రేకుమార్, వినోద్, పుప్పాల నాగరాజు, శరణ్య తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీవి ఆర్థిక అవకతవకలు'

ఖమ్మంవన్‌టౌన్: బీజేపీ ఆర్థిక అవకతవకలు, నల్లధనం మూలాలను దాచిపెట్టేందుకు బ్యాంకులను పావుగా వాడుకుంటోందని కాంగ్రెస్ జిల్లా అధ్య క్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ విమర్శించారు. ఖమ్మంలోని వైరారోడ్డులో ఉన్న ఎస్‌బీఐ ఎదుట గురువారం ఆందోళన చేపట్టగా ఆయన మాట్లాడారు. బీజేపీ ఎలక్టోరల్ బాండ్ పథకం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు నిషేధించినా వివ రాలను బ్యాంకులు వెల్లడించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మహ్మద్ జావీద్, నాయకులు సాధు రమేష్‌రెడ్డి, దీపక్‌చౌదరి, మిక్కి లినేని నరేందర్, దొబ్బల సౌజన్య, యడ్లపల్లి సంతోష్, కొత్తా సీతారాములు, ముజాహిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు పరిహారం చెల్లించాలి

ఖమ్మంలీగల్: అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధితులకు బీమా పరిహారం చెల్లించాలని జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ చైర్మన్ వి.ల లిత, సభ్యురాలు ఎ.మాధవీలత గురువారం తీర్పునిచ్చారు. ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడులో క్రాంతి మినరల్స్ పరిశ్రమ నిర్వహిస్తున్న జి.పద్మా వతి యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ ద్వారా పాలసీ చేయించారు. ఈక్రమం లో పరిశ్రమలో అగ్నిప్రమాదం జరగగా బీమా చెల్లించాలని ఇన్సూరెన్స్ కం పెనీని ఆశ్రయిస్తే నిరాకరించారు. దీంతో ఆయన ఫిర్యాదు మేరకు రూ.50 వేలు చెల్లించాలని తీర్పునిచ్చారు. ఫిర్యాదుదారు తరఫున న్యాయవాదులు కె.రామలక్ష్మి, బోనగిరి పవన్ వాదించారు.

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

తిరుమలాయపాలెం: రాజకీయాలకు అతీతంగా గ్రామాలలో అభివృద్ధి కార్యక్ర మాలు చేపడుతున్నట్లు మండల ఎంపీపీ బోడ మంగీలాల్ అన్నారు. గురు వారం మండలంలోని తిప్పారెడ్డిగూడెంలో డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ లక్ష ్మణ్, మాజీ సర్పంచ్ వేల్పుల జయమ్మ, పోట్ల సూర్యచంద్రం, శోభన్‌రావు, శ్రీను, వెంకటేష్, ఉప్పలయ్య, బ్రహ్మయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్లకు బిల్లులు సిద్ధం?

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పను లకు సంబంధించి రూ.35కోట్ల మేర బిల్లులు చెల్లించకపోతే పనులు నిలిపేస్తా మని కాంట్రాక్టర్ల అసోసియేషన్ బాధ్యులు ఇటీవల వెల్లడించారు. దీంతో అధికారులు స్పందించినట్లు తెలుస్తోంది. పెండింగ్ బిల్లుల ఎంబీలు గురు వారం పరిశీలించిన అధికారులు చెక్కులు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

ముగ్గులపోటీలు

రఘునాథపాలెం: మండలంలోని బూడిదంపాడు లో మహాశివరాత్రి సందర్భంగా పంచాయతీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.

ముస్తాబైన శివాలయాలు

మహా శివరాత్రి వేడుకలకు ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లోని శివాలయాలు ముస్తాబయ్యాయి. ఈ మేరకు ఆలయాల కమిటీ సభ్యులు ఆలయాలను సుందరంగా తీర్చిదిద్ది విద్యుద్దీపాలతో అలంకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. – సాక్షి నెట్‌వర్క్



కామేపల్లి: సుందరంగా శివాలయం



తిరుమలాయపాలెం: సుబ్లేడులోని శ్రీ రామలింగేశ్వర ఆలయం..



ఖమ్మం గాంధీచౌక్: విద్యుద్దీపాల వెలుగుల్లో శ్రీ గుంటుమల్లన్న ఆలయం..



నేలకొండపల్లిలోని భీమేశ్వరాలయం..

కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ భద్రాద్రి కొత్తగూడెం కార్యాలయం

షార్ట్ టెండర్ నోటీస్

సంఖ్య : 667/లైబ్రరీ/SCA/2024 తేది : 07-03-2024

ఈ దిగువ సంతకందారుచే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం పట్టణంలోని కొత్త గ్రంధాలయమునకు అదనపు సౌకర్యాలు మరియు పుస్తకాలు సరఫరా పని కొరకు అర్హులైన టెండర్‌దారుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

దరావత్తు రూ॥ 50,000/- లు.

దరఖాస్తు తేది : 08-03-2024 ఉదయం గం॥ 10-30 ని॥ల నుండి తేది : 12-03-2024 మధ్యాహ్నం 2-00 గం॥ల వరకు కోరబడుచున్నవి.

దరఖాస్తు ధర : రూ॥ 5000/- లు.

దరఖాస్తులు జిల్లా పంచాయతీ రాజ్, కొత్తగూడెం కార్యాలయము (హెడ్ పోస్ట్ ఆఫీస్ దగ్గర, కొత్తగూడెం) వారి నుండి పొందవచ్చును.

టెండర్ సమర్పించుటకు చివరి తేది : 12-03-2024 మధ్యాహ్నం 2-00 గం॥లు. మరియు అదే రోజు సాయంత్రం 4-00 గం॥లకు జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం వారి కార్యాలయములో తెరువబడును.

ఇతర వివరాలకు ఫోన్: 94418 38032, 96662 69199 నందు సంప్రదించగలరు

సం/-
కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్
భద్రాద్రి కొత్తగూడెం.

భద్రాద్రి కొత్తగూడెం
07-03-2024